

చొప్పదండి: మంగళపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చొప్పదండి: ద్విచక్ర వాహనదారుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

- **పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి**




గంగాధర: బూరుగుపల్లిలో మహిళా రైతును ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి, నవంబర్ 27: మండలంలోని మంగళపల్లిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు స్వామిరెడ్డి, నాయకులు గాండ్ల లక్ష్మణ్, వెల్మ జగన్‌రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

గంగాధర, నవంబర్ 27: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ కరెంటు ఉండదని, గతంలో ప్రజలు అనుభవించిన కష్టాలు మళ్లీ చుట్టు ముడుతాయని వివరించారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే తెలంగాణ రాష్ట్రం మళ్లీ 20 ఏండ్లు వెనక్కి వెళ్తుందని నాయకులు పేర్కొన్నారు. ప్రచారంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గంగాధర: సర్వారెడ్డిపల్లిలో ద్విచక్ర వాహనదారులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గంగాధర: మధురానగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గంగాధర: కురిక్యాలలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- **కాంగ్రెస్ గెలిస్తే 3 గంటలే కరెంట్**
- **చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**
- **కొడిమ్యాల మండలంలో ఎన్నికల ప్రచారం**

కొడిమ్యాల, నవంబర్ 27: చొప్పదండి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హామీ ఇచ్చారు. మండలంలోని రామారావుపేట, నాచుపల్లి, డబ్బుతిమ్మాయపల్లి, రామ్‌సాగర్, శనివారంపేట, చింతల్లపల్లి, హిమ్మత్‌రావుపేట, కొడిమ్యాల, పూడూర్, ఆరెపల్లి గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు రైతులకు మూడు గంటల కరెంట్ ఇస్తామని చెబుతున్నారని, 3 గంటల కరెంట్‌తో 20 గుంటల మడి పారదన్నారు. ఎన్నికల ముందు వచ్చిపోయే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మవద్దని కోరారు. తాను స్థానికుడినని, స్థానిక సమస్యలు తనకు తెలుసని చెప్పారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. 60 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు చేసింది ఏమీ లేదన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తకు ఓటు వేసి గెలిపించాలన్నారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెల్లరేషన్ కార్డులు, పింఛన్లు, గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు లేని వారికి ఇండ్లు, 400కే గ్యాస్ సిలిండర్, కార్డు ఉన్న ప్రతి ఇంటికీ సన్న బియ్యం అందించనున్నట్లు వివరించారు. కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అన్నారు. చెప్యాల గ్రామానికి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్లు మేన్నేని రాజనర్సింగరావు, పొలు రాజేందర్, బండ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, వైస్ ఎంపీపీ ప్రసాద్, సర్పంచులు ఏలేటి మమత-నర్సింహారెడ్డి, పెద్ది కవిత-రవికుమార్, అంబటి లత-తిరుమలేశ్, బందరు ఎల్లవ్వ, మల్యాల మహిపాల్, భూక్యా బొజ్జనాయక్, తునిఖి నర్సయ్య, ఏగుర్ల తిరుపతి, ఎంపీటీసీ సభ్యులు సామల్ల లక్ష్మణ్, చీకట్ల సింధు-మహేశ్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు నసిరొద్దీన్, నాయకులు బొడ్డు రమేశ్, గుగులోత్ వినోద్‌నాయక్, రేకులపల్లి తిరుపతిరెడ్డి, సురుగు శ్రీనివాస్, ఐత గణేశ్, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, కొత్తూరి స్వామి, ప్రభుదాస్, కాయిత రాజు, నేరెళ్ల మహేశ్, బండపల్లి అంజన్‌కుమార్, రొడ్డ శరత్, గోలి ఐలయ్య, లక్ష్మీనర్సయ్య, లింగారెడ్డి, అజయ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

## మూడోసారి అధికారం మనదే

- **రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్**
- **కొడిమ్యాల మండల నాయకులతో సమావేశం**

కొడిమ్యాల, నవంబర్ 27: రాష్ట్రంలో ముచ్చటగా మూడో సారి కేసీఆర్ ముఖ్యమంత్రి కాబోతున్నట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో మాట్లాడారు. పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని సూచిచారు. హనుమంతుడి ఆలయం లేని ఊరు లేదని, కేసీఆర్ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, కొడిమ్యాల సర్పంచ్ ఏలేటి మమత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, నాయకులు నాగి శేఖర్, ఏలేటి నర్సింహరెడ్డి, కంచర్ల మనోజ్ పాల్గొన్నారు.

## సుంకె రవిశంకర్‌ను గెలిపించండి

కొడిమ్యాల, నవంబర్ 27: బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు. మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘ సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మశాలీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేసినట్లు చెప్పారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశానికే అదర్శంగా నిలుస్తున్నదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశం, రైతు బంధు సమితి మండల కన్వీనర్ అంకం రాజేశం, నాయకులు ఏలేటి నర్సింహరెడ్డి, చెన్న దేవేందర్, రాజు, సభ్యులు ఉన్నారు.

## పథకాలను మెచ్చే బీఆర్ఎస్‌లో చేరికలు

గంగాధర, నవంబర్ 27: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పార్టీ రాష్ట్ర నాయకుడు కొత్త జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చెర్లపల్లి(ఎన్) గ్రామానికి చెందిన 50 మంది యువకులు జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు నమ్మవద్దని, స్థానికుడైన ఎమ్మెల్యే రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పొట్టల కనకయ్య, నాయకులు పొన్నం పరశురాములు, మడ్లపెల్లి రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### *బీఆర్ఎస్‌లో చేరిన అంబేద్కర్ సంఘం సభ్యులు*

చొప్పదండి (రామడుగు), నవంబర్ 27: రామడుగు మండలం గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం సభ్యులు సుమారు 50 మంది బీఆర్ఎస్ నాయకుల సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం సభ్యులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, నాయకులు ఎడవెల్లి పాపిరెడ్డి, దాసరి రాజేందర్ రెడ్డి, నేరెల్ల అంజయ్యగౌడ్, వేల్పుల హరికృష్ణ, పూడూరి మల్లేశం పాల్గొన్నారు.

## ఒడిశా సాండ్ ఫెస్టివల్‌కు రేవెల్లి శంకర్

కమాన్‌చౌరస్తా, నవంబర్ 27: జిల్లాకు చెందిన సైకతశిల్పి రేవెల్లి శంకర్‌కు ఒడిశా రాష్ట్ర టూరిజం శాఖ నిర్వహించే ఇంటర్నేషనల్ సాండ్ ఆర్ట్ ఫెస్టివల్లో పాల్గొనేందుకు రెండోసారి అవకాశం లభించింది. ఈ మేరకు ఫెస్టివల్ బ్రాస్ అంబాసిడర్, పద్మశ్రీ సుదర్శన్ పట్నాయక్ నుంచి ఆహ్వానం అందింది. గతేడాది డిసెంబర్ ఒకటి నుంచి ఐదు రోజుల పాటు జరిగిన వేడుకల్లో శంకర్ పాల్గొని 5 విభిన్న అంశాలకు చెందిన సైకత శిల్పాలను రూపొందించి ప్రశంసాపత్రం, జ్ఞాపికతో పాటు పలువురు ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. ఈ ఏడాది కూడా సుమారు 50 దేశాల నుంచి పాల్గొనే సైకత శిల్పులతో కలిసి డిసెంబర్ 1 నుంచి 5వ తేదీ వరకు కోణార్క్ ఆలయ సమీపంలోని చంద్రభాగా నదీ తీరంలో 5 రోజుల పాటు జరిగే వేడుకల్లో 5 అంశాలపై శిల్పాలను శంకర్ రూపొందించనున్నారు. ఈ అవకాశం దక్కడంపై ఉమ్మడి జిల్లాకు చెందిన కళాకారులు, కళాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## కార్తీక పౌర్ణమి వేడుకలు

చొప్పదండి, నవంబర్ 27: పట్టణంలోని సాయిబాబా, సరస్వతీ, శివకేశవ ఆలయాల్లో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయాల నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.